తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
1 అక్టోబర్ 2025
పేజీలు : 08

# రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

- వరంగల్ జిల్లాలో షెడ్యూల్‌పై కలెక్టర్ వివరణ



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులుఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5 మండలాలు) గీసుగొండ, సంగె%శీ%, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారవుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. సర్పంచ్లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, నోడల్ అధికారులు, బిజెపి ప్రతినిధులు బాకం హరిశంకర్, ధాన్య నాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టి.రవీందర్ రావు, బిఆర్ఎస్ ప్రతినిధి అశోక్ కుమార్, టిడిపి నుండి శ్యామ్, బీఎస్పీ నుండి నాగరాజు, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్, ధర్మ సమాజ్ పార్టీ నుండి మురళీకృష్ణ పాల్గొన్నారు.



# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- రంగుల మయమైన రంగలీల మైదానం

వరంగల్ ఈస్ట్ సెప్టెంబర్ 29 (జనం సాక్షి) : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలుస్తున్న సద్దుల బతుకమ్మ పండుగ వరంగల్ నగరంలోని ఉరుసు రంగలీల మైదానం వద్ద మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో గొప్పగా రంగురంగుల పూలతో అలంక రించిన బతుకమ్మలను తీసుకొచ్చి ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ సాంప్రదాయ పాటలతో ఆడి పాడి అలరించారు.పసిపిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు కూడా బతుకమ్మ వేడుకల్లో పాలుపచుకున్నారు. వేలాదిగా వచ్చిన మహిళలకు పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు. అదేవిధంగా మున్సిపల్ ఇతర శాఖల వాళ్ళు కావలసి నటువంటి ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా నగరంలోని పలు ప్రాంతాలలో కూడా మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పూజలు నిర్వహించిన మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణపై నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, బహుమతులు పంపిణీపై పటిష్టమైన నిఘా ఉండాలని తెలిపారు. చెక్ పోస్టులలో వాహనాలను నిశిత పరిశీలన చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన అంశాలపై ప్రతి రోజు సమగ్ర నివేదికలు అందచేయాలని సూచించారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ స్వీకరణ నుంచి ఫలితాలు వెలువడే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సమస్య వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాన్ పవర్, బ్యాలెట్ బాక్సులు, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ అండ్ కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాలపై నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, అన్ని విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# బాలుడి మృతితో కుటుంబ సభ్యుల ఆందోళన

- వైద్యం వికటించి మృతి చెందాడని ఆరోపణ

ఖానాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి): పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన బాలుడు అయాన్స్ (16 నెలలు) మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. మంగళవారం కుటుంబ సభ్యుల ఆందోళనతో ఆసుపత్రి పరిసరాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన అనిత రాజు దంపతుల కుమారుడు అయాన్స్ (16 నెలలు) కు జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేర్పించామని మూడు రోజులపాటు వైద్యం చేసి నిర్మల్ ఆసుపత్రికి వెళ్లాల్సింది గా సూచించారని తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య%శీ% వికటించడం కారంగానే బాలుడికి అనారోగ్యం ఎక్కువైందని నిర్మల్ వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా నిర్మల్ నుండి హైదరాబాద్ తీసుకు వెళ్లాల్సిందిగా నిర్మల్ వైద్యులు సూచించడంతో హైదరాబాద్ తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో బాలుడు మృతి చెందినట్లు వివరించారు. విషయాన్ని ఆసుపత్రి యాజమాన్యానికి తెలుపగా మా ప్రమేయం ఏమీ లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఆందోళనకు దిగామన్నారు. వైద్యం వికటించడం కారణంగానే మా చిన్నారి మృతి చెందాడని రోదిస్తూ చెప్పారు. హుటావుడిన ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాహుల్ గైక్వాడ్ తమ సిబ్బందితో ఆందోళన విరిమింపజేశారు.

## ఆధిపత్య కుల రాజకీయ పార్టీలను నమ్మవద్దు

- ఎప్పటికైనా అధోగతి పాలు పొన్నం బిక్షపతి గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీ ల కోసం ఆర్టికల్ 340 జీవోను పొందుపరిస్తే స్వతంత్రం వచ్చి 75 సంవత్స రాలు దాటిన బీసీల కోసం రాజ్యాంగబద్ధంగా మొదటి కమిషన్ 1953లో కమిషన్ రెండో కమిషన్ 1979లో బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమిషన్ రెండు కమిషన్లు 56% బీసీలు ఉన్నారని విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో ఎస్సీల కంటే వెనుకబడి ఉన్నారని రిపోర్ట్ ఇచ్చిన చట్టబద్ధంగా రావలసిన హక్కులను అడ్డుకుంటున్న ఆధిపత్య కుల రాజకీయ పార్టీలు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం ఆధిపత్య కులాలు ఏ ఒక్కరోజు జెండా పట్టి ధర్నా చేసింది లేదు ఏ ఒక్క కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన దాఖలాలు లేవు పాల క వర్గాల పార్టీల దుర్మార్గాన్ని ప్రశ్నించకుంటే బీసీలు రాజ్యాంగ పరంగా రావలసిన హక్కులు కాలరాయ పడతాయని గమనించాలి మొన్నటికి మొన్న గ్రూప్(1) 500 ఉద్యోగాల కాను దాదాపు 175 ఈ డ బ్ల్యూ ఎస్ పేరుతో కొల్లగొడితే అడిగేనాథుడే లేడాని గుర్తు చేస్తున్నాం కాబట్టి బీసీలందరూ బహుజన వాదాన్ని ఎత్తుకోవాలని జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు ఉన్న బిక్షపతి గౌడ్ తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ



**నెరడిగొండ సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** మండలంలోని వాగ్దరి గ్రామానికి చెందిన జనంసాక్షి జర్నలిస్ట్ జాదవ్ రామారావు,జాధవ్ భీంరావు లవారి తమ్ముడు జాదవ్ పరుశురాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముధోల్ లో గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఇటీవల అనారోగ్యంతో రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రోజున ఇట్టి విషయం తెలుసుకొన పీఆర్టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ నాయక్ బంజారా ధర్మ ప్రచార్ నాయకులు ధర్మసోత్ అంబాజీ రాథోడ్ విష్ణు జాధవ్ అంబారావు టీచర్ లు వారి స్వగ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బాధితుడి బంధుమిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసం కమ్యూనిటీ కాంటాక్ట్

- సీఐ అజయ్




**దస్తురాబాద్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** ప్రజలకు సురక్షితమైన భద్రత కల్పించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం అని సీఐ అజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అందరూ తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని, మద్యం సేవించి వాహనం నడప వద్దని వాహనదారులకు సూచించారు. డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. అనంతరం నిర్వహించిన తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 82 ద్విచక్ర వాహనాలు 5 ఆటోలు 2 ట్రాక్టర్ల కు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతులు వర్షాకాలం మొదలుకావస్తున్నందున నకిలి విత్తనాలను గుర్తించి సమాచారం ఇవ్వాలన్నారు విత్తనాలకు కచ్చితంగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ అజయ్, ఎస్సైలు సాయికుమార్, సాయి హనుమన్లు, జ్యోతి మణి ఏఎస్ఐ లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో రావణవధకు ఏర్పాట్లు పూర్తి

- దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్
- ప్రధాన కార్యదర్శి దామరకొండ కరుణాకర్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** విజయదశమి పండుగ రోజైన అక్టోబర్ 2న గురువారం రోజున సాయంత్రం రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ తెలిపారు.మంగళవారం మహంకాళి గుడి ఆవరణలో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధానకార్యదర్శి దామెరకొండ కరుణాకర్ లు ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 36 ఫీట్ల ఎత్తైన రావణ ప్రతిమను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ రకాల బాణసంచాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ రావనవధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, విశిష్టఅతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి ప్రభాకర్, గౌరవ అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రత్యేక అతిథులుగా 10వ అడిషనల్ సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్రావులు విచ్చేస్తున్నారని అన్నారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జమ్మిపూజ నిర్వహించి మహంకాళి ప్రాంగణానికి చేరుకుంటామని అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. కావున రంగసాయిపేట శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో ఈ రావణ వధ కార్యక్రమానికి విచ్చేసి తిలకించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, మండల లక్ష్మయ్య, మడుపోజు రామ్మూర్తి, బివి రామకృష్ణ ప్రసాద్, వలుపదాసు రాజశేఖర్, శంకేశి వెంకటేశ్వర్లు, కంచ రమేష్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, చిమ్మని చంద్రమౌళి, పాకాల రాజేందర్, పూసల కిరణ్, కన్నెబోయిన కుమార్, ఏలుగు అశోక్, అవునూరి కుమార్, అల్లం వీరస్వామి, ఇట్టబోయిన ప్రదీప్, విజయగిరి మాల్యాద్రి, మహంకాళి దేవాలయ ప్రతినిధులు పాకాల చక్రపాణి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గంగారం జెడ్పీటిసి రేసులో జాడి వెంకటేశ్వర్లు



**గంగారం సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** గంగారం మండలంలో గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కండువా నీడలోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ పార్టీకి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఏజెన్సీ మండలం అయిన గంగారంలో పార్టీ బలోపేతానికి తనదైన ముద్ర వేసుకున్న జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానం 1999లో దొంతి మాధవరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు.1999 నుండి 2004 కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యునిగా ఎనలేని సేవలు అందించాడు. 2005 లో ఉమ్మడి కొత్తగూడ మండల పార్టీ కమిటీ సభ్యునిగా ఎన్నికై మండలంలో చురుకైన పాత్ర పోషించాడు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొలం వీరయ్య గారి గెలుపు కోసం పనిచేశాడు. 2009 లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేసిన అనుభవం. 2012 నుండి 2014 సంవత్సరంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గా పని చేస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషిని అందించిన నాయకుడు. 2018లో మంత్రి సీతక్క గెలుపులో గంగారం మండలంలో కీలకపాత్ర పోషించిన నాయకుడు. 2019 మే నెల నుండి గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 2019లో టిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పటికీ అప్పుడు జరిగిన స్థానిక ఎన్నికల్లో మండల జడ్పిటిసి, 2 ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకున్న అనుభవం ఉన్న నాయకుడు. 2019 నుండి ఇప్పటివరకు (2025) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. 2023 మంత్రి సీతక్క గెలుపులో గంగారం అధ్యక్షునిగా కీలకపాత్ర పోషించిన నాయకుడు. 2024 ఎంపీ ఎలక్షన్లో బలరాం నాయక్ కు మండలంలో మెజార్టీని అందించిన నాయకుడు. మండల అభివృద్ధికి నిత్యం ఏదో ఒక అభివృద్ధి పనులు చేపిస్తూ మండల అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు. మంత్రి సీతక్కకు నమ్మిన బంటు పార్టీ కార్యక్రమాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మండలంలోని పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను, ప్రజా సంఘాలను, కార్యకర్తల సమన్వయంతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిపత్యాన్ని గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సీతక్కకు అందించిన నాయకుడు. ఇంతకుమించి ఓ లీడర్ కు కావలసిన లక్షణాలు ఏముంటాయి గంగారం మండలం జడ్పిటిసి అభ్యర్థి జనరల్ రావడంతో మండలంలోని ప్రజలందరూ మా నాయకుడు కాబోయే జెడ్పిటిసి జాడి వెంకటేశ్వర్లు నినాదాలతో మారుమోగుతున్నాయి.

## భక్తి శ్రద్ధలతో కుంకుమర్చన

**నెరడిగొండ సెప్టెంబర్30(జనంసాక్షి): దుర్గాదేవి** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామంలో స్థానిక దుర్గాదేవి మండపంలో సోమవారం సాయంత్రం మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామస్తులు అర్చకులు దుర్శెట్టి దయాకర్ ఆధ్వర్యంలో కుంకు మర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ సమర్పిస్తూ మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆలయ మండపం ప్రాంగణం సాంప్రదాయ,ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.



## వైద్య శిబిరం ఏర్పాటు



**దస్తురాబాద్, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని మున్యాల గోండుగుడా గ్రామ పంచాయతీ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చే సామని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపా రు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి జ్వర పరీక్షలు నిర్వ హించడం జరిగిందని ఆయన అన్నారు. 54 ఇండ్లలో ఉన్నా 214 మంది ని పరీక్షించగా అందులో 22 మందికి ఇతర రోగాలతో బాధపడుతున్నట్లు తెలిపారు. వారికి అన్ని రకాల మందులను ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జ్వర ం రాకుండా ముందస్తు గా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించా మని తెలిపారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరమైన మందులను పంపిణి చేసా మని, పౌష్టిక ఆహారం ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతలు, పరిసరాల పరిశుభ్రతలు, ఆరోగ్య సూత్రాల గూర్చి ప్రజలకు వివరిం చామని తెలిపారు. వేడిచేసి కాచి వడబోసిన నీళ్ళు త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ ఉన్నా పరిసరాలు అపరి శుభ్రంగా ఉంటే దోమలు ఎక్కువగా నిల్వ ఉంటాయని వాటి వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఆదివాసీల ఆరాధ్య దైవం భీమన్న ఆలయం ఆక్రమణ యత్నం

- గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ హెచ్చరిక!



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్30 (జనంసాక్షి) :** మామడ మండలం పోతారం గ్రామంలో ఆదివాసి నాయక పోడ్ తెగకు చెందిన ఆరాధ్య దైవం భీమన్న ఆలయాన్ని గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం, ఆదివాసులపై దాడి చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ముత్తాతల కాలం నుండి నాయకపోడ్ తెగకు చెందిన ఆదివాసులు పూజలు నిర్వహిస్తున్న తమ కులదేవత భీమన్న ఆలయాన్ని గుంజుకోవడం తమ సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేయడమే అవుతుందని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ దౌర్జన్యంపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని గోడం గణేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ, జిల్లా ఎస్పీతో పాటు ఎస్సై, కలెక్టర్లకు విన్నవించినా అధికారులు ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కనీసం చర్యలు తీసుకోలేదని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద క్రిమినల్ చర్యలు తీసుకొని, వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, ఎస్సై, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కనీసం నిందితులపై చర్యలు తీసుకోలేదని గోడం గణేష్ మండిపడ్డారు. చివరకు తుడుం మోగిస్తే తప్ప అధికారులు వినే పరిస్థితి లేదని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ క్రింద అరెస్టు చేయాలని, లేకుంటే నిర్మల్‌లో పెద్ద ఎత్తున తుడుం మోగుతుందని హెచ్చరించారు. అమాయక ఆదివాసులను అదును చూసుకొని అగ్రకులస్తులు ఈ విధమైన దాడులు చేయడం అన్యాయమని, ఈ దాడిని రాజకీయ నాయకులు సమర్థించడం తగదని ఆయన గట్టిగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, అధ్యక్షులుఅత్రం గణపతి. సురపు సాయన్న మాజీ సర్పంచ్, గుమ్ముల శ్రీనివాస్, పోతరాజు శ్రీనివాస్, బోర్ర భీమేష్, భీమేష్, సుంచు రామకృష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న ఒకేఆర్ వ్యవస్థాపకులు కృష్ణంరాజు

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 30(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణనానికి చెందిన ఒడ్డేపల్లి కృష్ణంరాజు మంగళవారం 45మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులు రూ.50 వేల విలువగల నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఖానాపూర్ మండలంలోని నిరుపేదలకు, వివాహ వేడుకలలో పుస్తెలు, మట్టెలు, అందించి ఇప్పటికే చాలా సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొక్కుల ప్రదీప్, శనిగరపు శ్రవణ్, తోట సుమిత్, బీసీ రమేష్, దూడం శ్రీనివాస్, కలేరి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**దస్తురాబాద్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల వద్దకు వెళ్లి పార్టీ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని సూచించారు.

## మంత్రి పిఆర్ఓ పిలి కృష్ణకు ఘన సన్మానం

- గ్రామ పలు అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు కృషి చేస్తా : పిల్లి కృష్ణ...



కడెం, సెప్టెంబర్ 30(జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర పర్యావరణ మరియు అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ గారి పిఆర్ఓ గ విధులు నిర్వహిస్తున్న పిలి కృష్ణ నీ మాసాయిపేట్ గ్రామ వీడిసి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా సన్మానించడం జరిగింది. వివరాల్లోకి వెళితే... కడెం మండలంలోనీ మాసాయిపేట స్వగ్రామానికి చెందిన వ్యక్తి పిలి కృష్ణ. దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోనీ దుర్గామత కమిటీ సభ్యులకు ఉత్సవ విగ్రహాన్ని విరాళంగా అందజేశాడు. అలాగే గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో తనవంతు సహాయ సహకారాన్ని, గ్రామ పలు కార్యక్రమాలకు తన వంతు కృషి చేయడం జరుగుతుంది. శరన్నవరాత్రి దుర్గామత ఉత్సవాల సందర్భంగా పిలి కృష్ణ దంపతులు మంగళవారం రోజున మాసాయిపేట్ గ్రామానికి చేరుకుని దుర్గామాత కి అర్చకులు రేవంత్ శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామానికి చేసిన సేవలను గుర్తించి స్వగ్రామానికి వచ్చిన పీలీ కృష్ణను మాసాయిపేట గ్రామ వీడిసి సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిలి కృష్ణ మాట్లాడుతూ...రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి తన వంతుగా మంత్రిగారి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ లక్ష్మి,వీడిసి అధ్యక్షులు రత్నాల రాజేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ గౌడ్, కోశాధికారి సంఘం చంద్రశేఖర్ పటేల్, పిలి రాజేందర్ యాదవ్, కొడిమాల నర్సిరెడ్డి పటేల్ ,తలారి రాజేందర్, రమేష్, ప్రేమ్ కుమార్,గిరి మురళి కృష్ణ, పీలి రాజు, మ్యాసం మహేష్ ,బ్నుర్ర రాజ్ కుమార్, దుర్గం పోషన్న, రాజేష్, లచ్చన్న, రాజన్న, అరుణ్, షారుక్ ఖాన్, రణేంద్ర, మనీ, వినయ్, మున్నా, బన్నీ, లక్ష్మణ్, ఆనంద్,శేఖర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

**జిపిఓను సన్మానించిన వీడిసి సభ్యులు గ్రామస్తులు...**

ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి గ్రామస్తులు వీడిసి సభ్యులు జిపిఓ లక్ష్మీని ఆహ్వానించి మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న తదుపరి గ్రామ జిపిఓ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టినందున వీడిసి సభ్యులు గ్రామస్తులు లక్ష్మీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య ఉద్యోగుల సేవలు అమోఘం



**శ్రీరాంపూర్ (జనం సాక్షి) :** ఏరియా ఆర్కే 8 డిస్పెన్సరీలో డివై సిఎంఒ డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహి సేవ 2025లో ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పారిశుధ్య ఉద్యోగుల సేవలు అమోఘమని,వారు ఆరోగ్యంగా ఉంటే పరిసరాలు ఆరోగ్యంగా ఉంటాయని పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య ఉద్యోగులకు,శ్రీరాంపూర్ పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పారిశుధ్య ఉద్యోగులకు స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా అభినందించదగిన విషయమని కొనియాడారు. అనంతరం పారిశుధ్య ఉద్యోగులకు రక్షణ పరికరాలైనటువంటి గ్లౌజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్,ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్,డాక్టర్ మురళీధర్,మెడికల్ సుపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి,డాక్టర్ సాయి నికిత,డిస్పెన్సరీ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రమణ,గుర్తింపు సంఘం నాయకులు కొమురయ్య,భద్రి బుచ్చయ్య,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరి జేరిపోతుల పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (జనంసాక్షి)** సామాజిక సేవకురాలు, ట్రస్టు వ్యవస్థాపకురాలైన ప్రముఖ విద్యావేత్త రాజేశ్వరి జేరిపోతుల జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల సేవకుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద మంగళవారం దాతల కోరిక మేరకు జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 364వ సారి కుంబాల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుంబాల రాజేష్, దళిత సంఘాల నాయకులు, మాల మహానాడు నాయకులు, జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, పాతకాల కుమార్, నిచ్చకోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం సోమగూడెంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడి పంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్నాల గ్రామపంచాయతీలోని బంగారు మైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గెల్లి రాజలింగు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన చండీ హెూమంలో పాల్గొన్నారు. చండీ హెూమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, నాయకులు మునిమంద రమేష్, బండి ప్రభాకర్, మల్లారపు చిన్నరాజం, కటకం సతీష్, రేగుల రాజలింగు, హరీష్, భరత్, వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**గూడూరు, సెప్టెంబర్30 (జనంసాక్షి):** ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో చోటు చేసుకుంది. మండలం ఏపూరు గ్రామ శివారు టేకులతండ గ్రామానికి చెందిన లకావత్ కోట్యా (40) తన ఇంట్లో ఉరివేసుకొని సోమవారం రాత్రి మృతి చెందారు. మృతుడి తల్లి లకావత్ చాంది ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి.గిరిధర్ రెడ్డి తెలిపారు.

## అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**మరిపెడ, సెప్టెంబర్ 30 ( జనం సాక్షి) :** దుర్గా దేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని తాళ్ళ ఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గా దేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్. అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ. మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలి



**నర్సంపేట సెప్టెంబర్ 30 ( జనం సాక్షి) :** మన రాజ్యాధికారం కోసం రాజ్యాధికార సాధన జేఏసీ వరంగల్ జిల్లా ఆవిర్భావ సభను విద్యావంతులు మేధావులు కుల సంఘాల నాయకులు వివిధ సామాజిక వేదికల్లో ఉన్న నాయకులు ఈ సదస్సు లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మంగళవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సదస్సు కి ప్రధాన వక్త గా రాష్ట్ర కన్వీనర్ డా.విశారదన్ మహరాజ్ వస్తున్నారు .ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్. వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ రామగిరి యాదగిరి స్వామి. జిల్లా నాయకులు సంగాల శివకృష్ణ. ముంజాల.సంజీవ కుండే. ప్రభాకర్. నల్లబెల్లి. ఆనంద్ కత్తి. అజయ్పాల్గొన్నారు

## బతుకమ్మ విజేతలకు బహుమతులు అందజేత



**శాయంపేట, సెప్టెంబర్ 30 ( జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలలో భాగంగా తాళ్లకుంట చెరువు వద్ద వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో బతుకమ్మ పెద్దగా, అలంకరణ చేసిన చేన్నబోయిన సరోజన కు మొదటి బహుమతి, దాసరి సంధ్య రెండవ బహుమతి, నాలిక విజయ మూడో బహుమతి గెలుచుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు విజేతలకు పరకాల మార్కెట్ క మిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారెపల్లి కట్టయ్య, మండల నాయకులు రంగు బాబు, ప్రభాకర్ బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు అన్నారు.

## తాటి చెట్టు పైనుంచి జారిపడ్డ గీతా కార్మికుడు

**జనంసాక్షి నెక్కొండ :** నెక్కొండ మండలం కేంద్రంలోని దీక్షకుంట గ్రామం లో తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు దీక్షకుంట గ్రామానికి చెందిన గాడిపెల్లి భాస్కర్ 48. సంవత్సరాలు వృత్తి లో భాగంగా మంగళవారం రోజున సుమారు 09:30.గంటలు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదా వశత్తు కాలు జరి కింద పడగా తీవ్రగాయాలు అవగా చికిత్స వరకు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు వెళ్లారు.

## పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

### తిరుపతి గౌడ్ సేవలు మరువలేనివి

### డైరెక్టర్ సివిల్ అజయ్ కేటిపిపి సీఈ ప్రకాష్

### ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



**గణపురం, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** ఉద్యోగ ప్రస్థానంలో పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని జెన్ కో డైరెక్టర్ సివిల్ అజయ్ కేటిపిపి సీఈ శ్రీ ప్రకాష్ లు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన బొమ్మ తిరుపతి గౌడ్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ అజయ్ సిఈ శ్రీ ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ప్రస్థానంలో పదవి విరమణ సహజమని కేటీపిపిలో 2007 నుండి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరర్ గా 18 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం సేవలు అందించిన తిరుపతి గౌడ్ సేవలు మరువలేనివని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం కెటిపిపి ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన బొమ్మ తిరుపతి గౌడ్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కేటి పిపి ఇంజనీర్లు, అధికారులు వివిధ సంఘాల నాయకులుపాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(జనంసాక్షి):** సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏసిపి శుభం లతో కలిసి వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన బతుకమ్మ



**శాయంపేట, సెప్టెంబర్ 30 ( జనం సాక్షి)** తెలంగాణ ప్రజలు ప్రకృతిని ఆరాధించే , పూజించే, ప్రేమించే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో మంగళవారం తో ముగియనుంది. శాయంపేట మండలంలోని ప్రజలందరూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులందరూ డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ, బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, పిల్లల కేరింతలతో, ఆటపాటలతో, పోయి రావే బతుకమ్మ అంటూ గ్రామాలలోని చెరువులలో కుంటలలో బతుకమ్మను వదిలారు.

## శాంభవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**జనం సాక్షి నెక్కొండ :** నెక్కొండ మండల కేంద్రంలోని శాంభవి యూత్ అసోసియేషన్ వారి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు నెక్కొండ ఎస్సై మహేందర్, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వరంగల్ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కారింగుల సురేష్, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, గంద్రకోటి నరేందర్, మోడెం రాజు, బత్తుల శ్రీనివాస్, పెండ్యాల రాజు, కూడికాల సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ముల్కనూర్ పోలీసులు మంగళవారం భీమదేవరపల్లి గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్‌షాప్‌పై దాడి చేశారు.ఈ దాడిలో రూ.4,400 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌షాప్ నిర్వాహకుడు భీమదేవరపల్లి గ్రామానికి చెందిన కొమరయ్యపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై రాజు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లో ఉండడంతో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ మద్యం విక్రయాలు డబ్బు పంపిణీ మద్యం పంపిణీ వంటి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిన వారు ఎవరు అయినా చట్టపరమైన శిక్షలకు లోనవుతారని తెలిపారు.ప్రజల సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ఎవరైనా అక్రమాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి (జనం సాక్షి) :** మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మంగళవారం అంబేద్కర్ కూడాలి వద్ద హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, వోడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సీట్లు, పంపిణీ చేశారు. 10 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా ఉన్న సతీష్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మాజీ స్థానిక ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి, నవాబ్ పాషా,దార్న శ్రీనివాస్,మార్పాటి మహేందర్ రెడ్డి, శనిగరపు సదానందం, ఎల్తూరి ప్రభాకర్,పూల సామి, గద్ద కుమారస్వామి, మాడుగుల అశోక్, గుడికందుల రాజు, రచ్చ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జేసీబి నూతన కమిటీ ఎన్నిక



**పెద్దవంగర సెప్టెంబర్ 30(జనం సాక్షి ) :** జెసిబి అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక మంగళవారం మండల కేంద్రంలో నూతన కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా శ్రీరాం పురుషోత్తం(రాము), ప్రధాన కార్యదర్శి బానోతు జేతిరం ఉపాధ్యక్షుడు పటేల్ నాయక్ కోశాధికారి దండుగల శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు భూక్య మహేష్ గూగులోత్ వినీత్, ఓర్సు సందీప్, శివరాత్రి రాజు, గుగులోత్ దేవ, జాటోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పూరు ఎంపీటీసీగా పోటీకి సిద్ధం అంబాల చక్రపాణి



**భీమదేవరపల్లి సెప్టెంబర్:30 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామ యువ నాయకుడు అంబాల చక్రపాణి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వొడిత సతీష్ కుమార్ ఆదేశిస్తే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.గత 13 ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీకి సేవలందిస్తున్నానని తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని గుర్తుచేశారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి గ్రామాభివృద్ధి పథంలో ముందుకు సాగడమే తన లక్ష్యమని అంబాల చక్రపాణి స్పష్టం చేశారు.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

### దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద,సెప్టెంబర్30 :** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో నీరటి మల్లేష్ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ సింగపురం రమేష్ కుమార్, నీరటి రత్నాకర్,పోదల రాజేష్, సింగ పురం కిట్టు,గట్టు మురళి, గట్టు వినయ్, నీరటి రవి, నీరటి సురేష్ గారు ఎడ్ల అశోక్, నీరటి ప్రభాకర్, నీరటి వెంకన్న, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి మండల అధ్యక్షుడు సురేష్



**పెద్దవంగర సెప్టెంబర్ 30(జనం సాక్షి)** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రెడ్డి,ఆదేశానుసారం మంగళవారం మండలం లో పడమటి తండా గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రమేష్,తండ్రి ధరావత్ బీకన్నా (65) వృద్ధాప్యంతో మృతి చెందరు భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించరు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడసానుభూతి తెలియజేచిన ముద్దసాని సురేష్,వారి వెంట..మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాను,పోచంపల్లి మాజీ ఎంపీటీసీ బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ రమేష్, సుధాకర్, కృష్ణ, సుమన్, మురళి, బోడియా, పుణ్య నాయక్, పంతులు నాయక్, సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు, కారు ఢీ

### పలువురికి గాయాలు.. కారు డ్రైవర్ పై కేసు నమోదు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొన్న సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి కారకుడైన కారు డ్రైవర్ పై కేసు నమోదైంది. సీఐ నరేష్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి నుండి మంచిర్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును మంగళవారం మధ్యాహ్నం కమలాపూర్, మల్లంపల్లి రోడ్డు మధ్యలో ఉన్న సమయంలో కమలాపూర్ క్రాస్ నుండి భూపాలపల్లి వైపు అతివేగంగా వస్తున్న కారు ఆకస్మికంగా రోడ్డుపైకి వచ్చిన కోతులను తప్పించబోయి అదుపుతప్పి, ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న కొంతమందికి స్వల్ప గాయాలు కాగా, కారులో ప్రయాణిస్తున్నవారు కూడా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పింది. గాయపడిన వారందరిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా కారు నడిపిన దండిగ సాయి అనే డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. రహదారులపై వాహనదారులు జాగ్రత్తగా పరిమిత వేగంతో నడపాలని, జంతువులు లేదా ఆకస్మిక పరిస్థితులు ఎదురైనా ఓపికగా, నియంత్రణతో వ్యవహరించాలని ఈ సందర్భంగా భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ కోరారు.

## నీరుకుళ్ళలో అంబరంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 30 (జనం సాక్షి) : ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలు మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలతో అంబరంలా మారాయి. సంప్రదాయ దుస్తులు ధరించి అలరారిన మహిళలు పూల బతుకమ్మలను ఎత్తుకొని ఊరేగింపులు నిర్వహించగా, పాటలతో, నృత్యాలతో గ్రామ వీధులు ఒక్కసారై రంగుల వాతావరణాన్ని సృష్టించాయి నీరుకుళ్ళ పెంచికలపేట గ్రామాల్లో బతుకమ్మ పండుగ ఉత్సాహంగా సాగింది. మహిళలు బతుకమ్మ గడ్డల వద్ద చేరి రంగురంగుల పూల బతుకమ్మలను వేసి ఘన పూజలు నిర్వహించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడంతో పల్లె వాతావరణం పండుగ సంతోషంతో కళకళలాడింది. సామూహిక బతుకమ్మ వేడుకల్లో సౌభ్రాతృత్వ భావం ప్రతిబింబించింది. గ్రామంలో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ పెద్దమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంలో ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో వచ్చి బందోబస్తు నిర్వహించారు కార్యక్రమం నిర్వహించారు.మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు, ప్రజలు, పిల్లలు, యువత తరలి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు ప్రజాప్రతినిధులు, యువకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోడు శ్రీనివాస్ అరెస్టుపై ఎస్పీ విచారణ జరపాలి



**కాటారం సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** కాటారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అరెస్ట్ పై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ పి విచారణ జరపాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. జోడు శ్రీనివాస్ అరెస్టును నిరసిస్తూ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు మంగళవారం అంబేద్కర్ చౌకులో పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాటారం పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై నియోజకవర్గ స్థాయిలో అక్రమ కేసులు పెడుతు వేధిస్తున్నారని ఆరోపించారు. బిసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం వారిలో వారికి గొడవలు తయారు చేస్తున్నారని , టిఆర్ఎస్ కార్యకర్తలను విచిన్న చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరాపించారు. ఈ సంఘటనపై ఎస్పీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నోట్లు పంచే వారిని తిరస్కరించండి : నీల రవీందర్

**ఆత్మకూరు, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** రాజకీయ నాయకుల మాటలు నమ్మి డబ్బు, మద్యం రాజకీయాలకు బలి కాకండి అని సూచించారు . హౌజు బుజుర్గు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమావేశంలో చేయూత పురుషుల%-%మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఎన్నికల్లో ఓటర్లను నోట్లు, మద్యం పంచి మభ్యపెట్టే రాజకీయ నాయకులను ఇకమీదట సహించవద్దని, నిజాయితీ పరులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆశతో వచ్చే వారికా? ఆశయంతో వచ్చే వారికా?"గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలను తీర్చే సంకల్పంతో వచ్చే వారినే గెలిపించండి. ఆశతో వస్తే కూలిపోతారు, ఆశయంతో వస్తే నిలబడతారు" అని నీల రవీందర్ స్పష్టం చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు



సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారధిగా నిలవాలని, ప్రజల తరఫున ప్రభుత్వానికి సమస్యలు వినిపించాలన్నారు.ఎన్నికలు ఖర్చుల బోనం కాకూడదుస్థానిక సంస్థల పదవుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు ఓసీలు కూడా లక్షల రూపాయలు వెచ్చిస్తున్న పరిస్థితిని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఆస్తులు అమ్మి పోటీ చేసే పరిస్థితి గ్రామాల్లో చోటు చేసుకోవడం బాధాకరం. ప్రజలు ఈ హేయమైన ఖర్చు రాజకీయాన్ని నిరసించాలి" అని ఆయన అన్నారు.సేవాభావమే ప్రమాణంగా చేసుకోండిఓటర్లను మభ్యపెట్టే అభ్యర్థుల బదులు గ్రామానికి సేవచేయాలనే తపనతో ముందుకొచ్చిన వారినే ఎన్నుకోవాలని రవీందర్ కోరారు. "నిజాయితీతో, పట్టుదలతో ఉన్నవారికే అవకాశమివ్వండి. గ్రామ సమస్యలు పరిష్కరించే వారే మీ ఓటుకు అర్హులు" అని ఆయన అభ్యర్థించారు. ప్రజల సమక్షంలో బహిరంగ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సయ్యద్ మౌల, సయ్యద్ వలి, పాలకవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, షేక్ సలీం పాషా, మార్క రజనీకర్, షేక్ నవీర్, ఎండి హుస్సేన్, మంద కూమార్ స్వామి,షేక్ హజరత్, రాజు, రమేష్,సయ్యద్ బషీర్, సయ్యద్ హుస్సేన్, షేక్ బషీర్, సయ్యద్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

● **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్ 30(జనం సాక్షి) :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు,వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు.రాజకీయ



పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వివిస్టి,ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి,ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి,జెడ్పీ సీఈవో గోవింద్,డిపిఓ శ్రీనివాస్,సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్1 ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియామక పత్రాన్ని అందుకున్న చుంచు సాయి శ్రీజ ను ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ఉన్నత స్థాయికి వెళ్లడం అభినందించదగిన విషయమని,ఏరియా వర్క్ షాప్ లో జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చుంచు పోషం కుమార్తె సాయి శ్రీజను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,డీజిఎం లు అనిల్ కుమార్,రాజన్న, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి,సీనియర్ పిఒ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**జిల్లా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్**

**ఖానాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** జిల్లావ్యాప్తంగా ఆర్టిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆర్టిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ ను స్థానిక ఆర్టిస్టులు మంగళవారం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ప్రతి ఒక్క ఆర్టిస్టుకు వెన్నంటి ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పడతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్టిస్టులు పులి శ్రీనివాస్, అమరేందర్, సాయిరాజ్, సూరి, గంగాధర్, రమేష్, దేవి, రాజేందర్, చెర్రీ, రాము, రాజకుమార్, సుధాకర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



## రాంలీలకు సిద్ధమవుతున్న తిలక్ స్టేడియం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో రాంలీల కోసం సిద్ధం చేస్తున్నారు. దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 2న నిర్వహించనున్న రావణ వధ కోసం హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు రావణాసుర ప్రతిమను సిద్ధం చేస్తున్నారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా అన్ని పార్టీల సహకారంతో తిలక్ క్రీడా మైదానంలో రావణాసుర వదను చేపట్టి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి రావణాసుర వద కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు దళిత సంఘాలు ప్రయత్నించినప్పటికీ ఎమ్మెల్యే వినోద్ జోక్యంతో ఈ వివాదం సద్దుమణిగింది. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు, పలువురు వ్యాపారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

## రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ లో మండల వాసుల ప్రతిభ




**ఖానాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల స్థాయి మంకీ ఫిట్స్ కుంగ్ ఫు స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాగోల్ లో నిర్వహించిన పోటీలలో మండల సీనియర్ మార్షల్ ఆర్ట్స్ సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మూడు రోజులపాటు జరిగిన ఈ ప్రక్రియలో స్కాటరింగ్ కటాస్ టిక్ ఫైటర్ పోటీలను గ్రాండ్ మాస్టర్ సిహెచ్.మదన్ కుమార్ నిర్వహించగా మండలానికి చెందిన కరాటే బ్లాక్ బెల్ట్ షూటర్స్ లోకిని రాము, తొడిగేని రాజలింగు, చంద్రశేఖర్ గౌడ్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రాండ్ మాస్టర్ మదన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. అందుకుగాను మండల వాసులు వారిని అభినందించారు.



## మానవత్వం చాటుకున్న కృష్ణంరాజు

**ఖానాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** ఓకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మంది కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణంరాజు తెలిపారు. ఓకేఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న పట్టణానికి చెందిన కృష్ణంరాజును పలువురు అభినందించారు.

## నిర్మల్ జిల్లా ఆర్టిస్ట్ యూనియన్ అడుక్షుడుగా గుగిల్ల రాజేందర్ గౌడ్

**ఖానాపూర్ రూరల్ 30 సెప్టెంబర్ (జనం సాక్షి):**నిర్మల్ జిల్లా ఆర్టిస్ట్ యూనియన్ అడుక్షుడు గా గుగిల్ల రాజేందర్ గౌడ్ (రాజ్ ఆర్ట్స్) ఎన్నికయ్యారు. మంగళవారం నిర్మల్ జిల్లా లోని అంబేద్కర్ భవన్ లో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలో అధిక మెజారిటీతో గెలుపొందిన ఖానాపూర్ వాస్తవులు గుగిల్ల రాజేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ



పెంటింగ్ పనులు ప్రతి ఒక్కరికి సమానంగా అందేలా చూస్తానని అన్నారు.సంఘ అభ్యున్నతికి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పండుగ వేళ ప్రయాణికులకు భారీ షాక్



**బోథ్, సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** దసరా సెలవుల నేపథ్యంలో పండుగకు స్వంత ఊళ్లకు వెళ్ళే ప్రయాణికుల ఆర్టీసీ భారీ షాక్ ఇచ్చింది.. కొన్ని బస్సులు టికెట్ ధర పెరగడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..బోథ్ మండలం కనుగుట్ట గ్రామానికి చెందిన వ్యక్తి నిర్మల్ నుండి బోథ్ కు ప్రయాణం చేయగా ఆయన పోచెర ఫ్యాక్టరీ వరకు ఎక్స్ప్రెస్ బస్సు అని చెప్పి 80 రూపాయలకు టికెట్ అందించారు..కానీ ఆ బస్సు రోజా మాదిరిగా తిరిగే ఆర్డినరీ బస్సు దీని పై వెంటనే ప్రయాణికుడు డిపో మేనేజర్ కు సంప్రదించగా ఆయన పండుగ పూట మూడు రోజుల వరకు ఇదే టికెట్ ధర వర్తిస్తుందని సమాధానం ఇచ్చారు.దీని పై ప్రయాణికులు పూర్తిగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ దోపిడీని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.